

శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ – సేవతో కైవల్యం మాసపత్రిక


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్
ఎడిటర్: గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

నేపథ్యం: నియమ పాలన

సంపుటి: 02 సంచిక : 6
22-December-2018


శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి వాచా బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

**గమనిక** : ఎవరైనా ఈ e-magazine లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

**శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం**

శ్రీ సార్ ఈ సత్సంగంలో సార్ చిన్న తప్పయినా తప్పే అని,, నిమ్మకాయ చెట్టుకు దబ్బకాయ రప్పించటం ద్వారా స్వామి ఏమి చెపుతున్నారో, కఠోర నియమపాలన గురించి తెలుపుతున్నారు. : http://saimastersevatrust.org/Speeches/KatoraNiyamaPalana.mp3

శ్రీ సార్ సత్సంగం చెపుతుండగా రికార్డు అయిన చివరి vedio. దీనిని సార్ చరమ సందేశంగా భావించ వచ్చు. http://saimastersevatrust.org/Videos/Sir_Video_Indriyanamhi_Charatam_2012_04_07.mp4

**దానం స్వధర్మో నియమో యమశ్చ| శ్రుతంచ కర్మాణి చ సద్వ్రతాని - సర్వే మనో నిగ్రహ లక్షనాంతా:| పరో హి యోగో మనస: సమాధి:**


## నియమ పాలన

"దానం స్వధర్మో నియమో, యమశ్చ, శృతంచశాస్త్రాణి సద్వ్రతాని సర్వే మన విగ్రహాలక్షణంతా:" అన్న ఉపనిషద్ వాక్యం ప్రకారం సర్వ సాధనాలూ మనో నిగ్రహం కొరకు అని చెపుతున్నాయి. భరద్వాజ మాస్టారు ధ్యాన యోగ సర్వస్వంలో "**మనస్సును కట్టుబాటు లేకుండా వదిలేస్తే అశాంతి వస్తుందనీ, దుఃఖానికీ, అశాంతికి మూలకారణం ఆశ అనీ, ఆ స్థితి మనను ఎప్పుడూ ఇంద్రియాలకు ప్రీతికరమైన వస్తువుల యందే పనిచేయటం వల్లనేననీ తెలుసుకొని సత్సాంగత్యం, సద్గ్రంథ పఠనం, సజ్జన దర్శనం, ధ్యానం, నామజపం, సదా దైవచింతన, దుఃఖాదులకు కల కారణాన్ని వివేకంతో యోచించి, విజ్ఞుల గోష్టి నుంచి గ్రహించి, అందుకు నివృత్తి మార్గాన్ని అన్వేషించుకుంటూ సాధన నవలంబించితే క్రమంగా ధ్యాస నిలుస్తుంది**" అని చెప్పిన విషయం గుర్తించి తగు విధంగా మన జీవితాన్ని మలచుకోవాలి.

అలా చేసే విధానంలో సహకరించే బోధ శ్రీ సుబ్బరామయ్య సార్ వివరిస్తూ "నీ మనసు సాధనలో లగ్నంచెయ్యి. శ్రీ సాయిని సర్వగతుడుగా స్మరించు. పనిలేని మనసే పాపాలకు, శోకాలకు, తాపాలకు నిలయం. సాధన దశలో ఖాళీగా వుండే మనసు ముక్తికి కడుదూరమవుతుంది. దినమంతా పనిలో లగ్నంచెయ్యి. మనసుకు శాంతికావాలంటే ఇదే మార్గం. ఆనందం అందు కోవాలంటే రోజంతా పనే ఆలంబన కావాలి. పనిలో నిలిచిన మనసు అన్యచింతలకు తావివ్వదు. ఆ పనే సాధనగా తీసుకొని సాయి చెప్పిన శుభ్రమార్గంలో నడవడమే సాధన." అని. ఇలా భగవంతుడు మనకిచ్చిన పనిని, సాధనను ఆనంద మాయమయ్యేలా చేయటంలో మనో నియమానికి శ్రీ సుబ్బరామయ్య సార్ చెప్తారు: "విశ్వంలోని నామరూపాల ప్రభావంవలన నానాత్వం గోచరించే మనస్సుకు నిరంతర అభ్యాసం ద్వారా ఆ నామరూపాల మాటునవున్న బాబాను (ఏకత్వం) (బ్రహ్మన్ని ) చింతనచేయడం సహజసిద్ధం కావాలి". ఇది మనో నిగ్రహం అభ్యాసం వల్లనే సాధ్యము. మనో నిగ్రహం మనకు కుదురుతోందో లేదో దానికి ఏమైనా కొలబద్ద ఉందా? అంటే

మన బుద్ధి చెప్పినట్లు కాక మనస్సు చెప్పినట్లు నడుచుకోవటం; గతం గురించి గానీ భవిష్యత్తు గురించి గానీ ఆలోచిస్తూ ఉండటం, అవసరమైన అంశాలు కాకుండా మిగిలిన అంశాలను వార్తాపత్రికలలో చదవటం, టి.వి.లు చూడటం, ఆకలి లేకపోయినా తినటం, ఏదైనా వస్తువుని చూసి అవసరం లేకపోయినా కావాలనుకోవటం, మన పని ప్రక్కన పెట్టి గాలి కబుర్లు వినటం, చెప్పటంలో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

నిమగ్నమవటం, పనిని lazy గా సాగదీస్తూ చేయటం, పరిస్థితులను, ప్రక్క వారిని, సంఘంలో ఉన్న రాజకీయ నాయకులు సరిగ్గా పని చేయట్లేదని తిడుతూ మాట్లాడటం, చేయాలి ఇది మంచిది అని చాలా సార్లు అనుకున్నా చేయలేకపోవటం, మొదలైనవి.

మనోనిగ్రహం కొంతైనా లేదా ఇంకా పూర్ణంగా సాధించిన వారి వ్యక్తిత్వం, జీవన విధానం ఎలా ఉంటుందో మన శ్రీ సార్ మరియు మాస్టారి జీవనాలలో సహచర్యాలలో చూడవచ్చు, అనుభవించ వచ్చు. వారి పరిశుద్ధ హృదయం, ధర్మచరణలో, గురు సేవలో భల్లూకపు పట్టుదల, అద్భుతమైన కార్యదీక్ష, సదా ఆనందంతో నిండియుండి ఎన్నడు బాధ, భయం, చింత, ఏమి చేయాలో అన్న సందిగ్ధత ఎరుగని అంతరంగము, వారి సాంగత్యంలోకి వచ్చిన ప్రతి వారికీ ఉన్న ఎ సమస్య కైన త్రుటిలో మార్గం సుగమం చేసే సామర్థ్యము, ఆశ్రితులకు శరణాగత భావం సులభంగా అనుభవ పూర్వకంగా లభ్యమై చిత్తశాంతి అనుభవ మవటం వారి మనో నిగ్రహానికి, భగవంతునిలో మనో లాయానికి చిహ్నాలు. నియమపాలన ఎలా చేయాలో శ్రీ భరద్వాజ మాస్టారు, శ్రీ సుబ్బరామయ్య సార్ ఆచరించి చూపిన కొన్ని సంఘటనలు:

**శ్రీ భరద్వాజ మాస్టారు:**

- ఒకసారి భరద్వాజ మాస్టర్ ఒకరి పెళ్లికని విశాఖపట్నంలో వాళ్ళ అన్నగారైన శ్రీ కృష్ణమాచారి గారింటికి వెళతారు. అందరూ పెళ్ళికి వెళ్లారు. మాస్టర్ కి కాఫీ త్రాగాలనిపించింది. మాస్టారు గారు మనస్సు చెప్పినట్లు వినకూడదని ఇంట్లోనే దాదాపు 10 గంటల పాటు కాఫీ త్రాగకుండా పెళ్ళికి కూడా వెళ్ళకుండా ఉండిపోయారు.

- అలానే మరొక్కసారి భరద్వాజ మాస్టారికి షికారు వెళ్ళాలనిపించింది. ఈ మనస్సుకి తగిన పాఠం చెప్పాలని తమ జేబులోని డబ్బులంతా తీసేసి ఇంటి అడ్రస్సు ఒక చీటిలో వ్రాసి జేబులో పెట్టుకుని, కొన్ని గంటలపాటు నడిచి వెళ్లారు. శరీరం అలసిపోయి రోడ్డు మీద పడిపోయారు. ఎవరో మాస్టారి జేబులోని అడ్రస్సు చూసి మాస్టారిని ఇంటికి చేర్చారు.


- సుబ్బరామయ్య సార్ చెప్తారు – "భరద్వాజ మాస్టర్ తెల్లవారురుఝాము దాకా గ్రంధ రచన చేసి పడుకున్నా ఉదయ ఆరతికి 10ని||లు ముందరే వచ్చి వారి ఇంటిలో పడుకున్న విద్యార్థులను, భక్తులను నిద్ర లేపేవారు". మేము ఏనాడూ అయన ఆలస్యంగా రావటం చూడలేదు అంటారు.
- మాష్టారి కార్య దీక్ష సాయి లీలామృతం, ఏది నిజం ఆది గా రచించిన ఎన్నో అమృత గుళికల ద్వారా మనలాంటి ఎందరికో మహాత్ముల కృపకు పాత్రులను చేయాలనే కృషిలో జీవనం చేయటం.

**శ్రీ సుబ్బరామయ్య సార్:**

- సుబ్బరామయ్య సార్ 2004 వ సంవత్సరంలో లేత బీన్సుకాయలు మాములుగా తినేదానికంటే రెండింతలు వేసుకుని తినటమే గాక, ఇంకొన్ని సార్లు తిన్నారు. బాగా ఆయాసం వచ్చింది. అప్పుడు కారణం ఏమయ్యి ఉంటుందా అని పుస్తకం తెరిస్తే "చపల్యములు నసించనిదే వెయ్యి జన్మలు తపస్సు చేసినా నీవున్న చోటే ఉంటావు" అని ఉంది. సార్ చేసిన తప్పుకు శిక్షగా 15రోజులు ద్రవాహారమే తీసుకుని బాగా బలహీనమయ్యారు.

- ఒకసారి ఒక పెద్దా పోలీసు ఆఫీసర్ ఉదయం రెండు గంటలు కొచ్చి స్వామికి పూజ చేయమని అడిగితే సార్ "దేశ రాష్ట్రపతి వచ్చినా ఉదయం 4 గంటలకు మాత్రమే పూజ జరుగుతుందని" నిర్భీతిగా చెప్పారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


- సార్ సత్సంగానికి వెళ్ళేటప్పుడు తన కూతురు, అల్లుడు నెల్లూరు నుండి వస్తే వారితో మాట్లాడుతూ కూర్చోకుండా సమయానికి సత్సంగానికి వెళ్ళేవారు.

- సార్ కార్య దీక్షతో అవధూత లీల ఆదిగా రచించిన ఎన్నో అమృత గుళికల ద్వారా మనలాంటి ఎందరికో మహాత్ముల కృపకు పాత్రులను చేయాలనే కృషి లో జీవనం చేయటం, స్వామి సన్నిధిలో ఉంటే ఎంత మేలో అనుభవమైన సార్ మనందరికి సానుకూల్యం కల్పించటానికి సాయి మాస్టర్ నిలయం ఆదిగా, బ్రహ్మంగారి మఠం ఎదురు భక్తుల వసతి ఎన్నో నిర్మాణాలను కాయిక సేవతో చేస్తూ చేయించటం.
- "కోనేరు దాటి పోతే గాడిదతో సమానం" అని స్వామి కలలో సార్ కి చెప్పారు. అలానే సార్ దాదాపు 25 సంవత్సరాల పాటు నవంబరులో ఒకరోజు లైఫ్ సర్టిఫికేట్ పెన్షన్ కోసం ఇచ్చి రావటానికి తప్ప ఇంకెప్పుడూ గొలగమూడి దాటి వెళ్ళలేదు. ఒకసారి చేయి విరిగినప్పుడు కానీ మరియొకసారి కాలు విరిగినప్పుడు కానీ వైద్యం కోసం గొలగమూడి నుండి ఎక్కడకీ వెళ్ళలేదు.
- స్వామి ఆదేశానుసారంగా నూనె, ఉప్పు, పులుపు, కారం లేకుండా దాదాపు ౩౦ సం||లు జీవించారు.

వీరిద్దరు స్వసుఖము అనే ఆలోచనే లేని జీవనంలో వారి సుఖాన్ని, ఆశ్రమ ధర్మం భాగంగా అయిన వారి కుటుంబానికే పరిమితమైన జీవనం సాగించక, నిరంతరం అన్ని జీవులలో గురుసేవ – పరోపకారంకై జీవించగల్గటం వారి ఇంద్రియ – మనో నిగ్రహాలలో ఎంతగా స్థిరులు అవ్వటమే కాక, తృప్తి శాంతి లు నిరంతరం అనుభవిస్తూ వారు అందించిన మార్గానికి ప్రతిబింబంగా నిలవటం తెలుపుతోంది.

భరద్వాజ మాస్టారు చెప్పినట్లు సత్సాంగత్యం, సద్గ్రంధ పఠనం మొ|| ఆచరిస్తూ ఉంటే మన లోపాలు తెలియటమే గాక వాటిని తొలగించుకునే మార్గము లభిస్తుంది. **ఈ సాధనాలన్నింటికీ కీలకం : ప్రతిరోజు ఒకే సమయంలో చేయటం: సమయ నియమం – సమయ పాలన.** ఈ విషయాన్ని శ్రీ సుబ్బరామయ్య సార్ అందరినీ "మన నుండి భగవంతుడు కోరేది ఏమిటి" అని అడిగి తామే "మన మనస్సు, కాలము, కృతజ్ఞతా భావము. ముందు **మనం కాలం సమర్పిస్తే** తర్వాత మన మనస్సు క్రమంగా బాబానే స్వీకరిస్తారు. నిత్యం ఏదో ఒక సమయం బాబా కొరకు ఏర్పరచుకొని క్రమం తప్పకుండా **ఆ కాలంలో ఏ సాధన చేయాలనిపిస్తే ఆ సాధన చేస్తుండడమే** కావలసింది. తక్కిన విషయాలన్నీ బాబానే చూసుకుంటారు. మనలను గమ్యం చేరుస్తారు. బాబా చరిత్రలో ఒకరు తనకు తీరుబడి అయినప్పుడు వచ్చి బాబా పాదసేవ చేస్తుంటాడు. ''ఏమయ్యా! నీకు తీరుబడి అయినప్పుడు నాకు సేవ చేయను వస్తావు. అప్పుడు నేను నిన్ను సేవ చేయనివ్వకుంటే అలుగుతావా?' అని బాబా దెప్పుతారు. గనుక మనం బాబాకు కేటాయించిన సమయాన్ని మన సొంత పనులకు వాడుకోకుండా తప్పకుండా వారి సేవకు వినియోగిస్తుంటే బాబా తప్పక సంతృప్తి చెంది మనలను అనుగ్రహిస్తారు" అని చెపుతారు. అంతేగాకుండా సమయ పాలన వలన మన మనస్సుకి లక్ష్యమేర్పడి మిగిలిన సమయాలలో కూడా భగవంతుని స్మరణ జరిగి సత్ఫర ఫలితాలు వస్తాయి. మరియు భగవద్గీతలో శ్రీ కృష్ణుడు "తానే కాల స్వరూపుడనని" చెపుతాడు. అంటే సమయపాలన అంటే భగవంతుని సేవే! అంతేగాకుండా శ్రీ సుబ్బరామయ్య సార్ చెపుతారు "మన ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా టైం టేబుల్ ప్రకారం పనిచేయాలి" అని అంటారు. పూర్వ చెడ్డ కర్మల వలన సాధనాలేమీ చేయలనిపించనప్పుడు ఏమి చేయాలని ఒక భక్తుడు శ్రీ సుబ్బరామయ్య సార్ ని అడిగితే మనస్సు ఇవ్వలేకపోయినా కాలాన్ని సమర్పించటం వారి చేతిలో ఉంటుంది కాబట్టి కాలాన్ని సమర్పించాలి అని చెప్పారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఒక భక్తుడు భరద్వాజ మాస్టరితో , "సార్! సాధనకు ధ్యానం చేస్తే మంచిదా? పూజచేస్తే మంచిదా? నామస్మరణ మంచిదా? ఏదిచేస్తే మంచిది" అని అడిగాడు.

భరద్వాజ మాస్టారు :- అన్నీ మంచివే, మేడపైకి వెళ్ళడానికి మొదటి మెట్టు ఎంత ముఖ్యమో చివరి మెట్టుకూడా అంతే! మధ్య మెట్లుకూడా అంతే ముఖ్యము. మనిషికి మనస్సు ఎప్పుడూ ఒకేవిధంగా వుండదు. ఒక్కొక్కప్పుడు ఒక్కొక్క విధంగా వుంటుంది. కనుకనే మనసునకు ఎపుడు ఏమిచేస్తే బాగుంటుందనిపిస్తే అది చెయ్యి. అన్ని సాధనలు మనస్సును నియమించేందుకు, లేక మనసును నిలకడజేసేందుకు (ఆలోచనా పరంపరలనుండి) ఉపకరణాలు మాత్రమే. అందుకే బాబా "నన్ను ఆనందంగానైనా ధ్యానించు, అదీ గాకుంటే నఖశిఖ పర్యంతము నన్ను చూస్తూ వుండు. అదీ వీలుగాకుంటే నా నామాన్ని హృదయపూర్వకమయిన ప్రేమతో ఉచ్చరిస్తూ వుండు" అన్నారు. కనుక మనస్సునకు ఎప్పుడు ఏ సాధన చేస్తే బాగుండుననుకుంటే అది చేస్తూ వుండ అదే మంచిసాధన. మనస్సును నియంత్రించుటే, **మనో నియమం** అన్ని సాధనల లక్ష్యం అ మరువకూడదు సుమా! అయితే నియమబద్ధంగా నిత్యం తప్పనిసరిగా ఒకే కాలంలో పై సాధన చేస్తుంటే సత్వర సత్ఫలితాలు కలుగుతాయి. సాధారణంగా మనం మనకు తీరిక చిక్కినప్పుడు, ఉత్సాహంగా వున్నప్పుడు చేస్తుంటాము. అలా చేస్తుంటే రూపాయి రావలసినచోట ఒకపైసా వచ్చినట్లుంటుంది. కాలనియమం చాలా ముఖ్యం. కాలనియమం ఉన్నప్పుడు ఆ నిర్ణీత కాలమునకు ఒక అరగంట ముందునుండే మనలో ఆ ధ్యాస మొదలవుతుంది. నిర్ణీత కాలం లేకుంటే కాలమంతా వృధే.

సాధనంటే ఏమిటి సార్ అన్నవారితో, "ఏముంది? మన సంస్కారాల మార్పే సాధన" అని క్లుప్తంగా భరద్వాజ మాస్టర్ చెప్పారు.


అందరమూ శ్రీ మాస్టారు చెప్పినట్లు నియమపాలన చేస్తూ సద్గురువుకి ప్రీతి పాత్రుల మవ్వాలని ఆశిస్తూ....

\- ప్రసాద్

**శ్రీ సుబ్బరామయ్య సార్ భక్తులకు వ్రాసిన లెటర్లు**

భగవంతుని అనుగ్రహం పొందే నియమ పాలనలో మొదటి పాఠము ధర్మచరణ – సత్యం ధర్మం తప్పకుండా జీవించటం అలవాటు చేసుకోవటం అనిగుర్తింప చేసే సార్ letter :నిజమైన ఆధ్యాత్మికత అంటే ఏమో కూడా ఈ letter లో సార్ హెచ్చరిస్తున్నారు :


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఓం


గొలగమూడి
30-5-05

Dear Sai!

[illegible] ప్రపంచం


మంతా అంధకారం బంధురంగా యింకా దుఃఖములో మునిగి ఉంది. ఒకవైపు తాము చేసే పనులన్నీ తమకు సుఖసంతోషాలను తెచ్చిపెడతాయని తలంచి వారు ఆ పనుల ద్వారా దుఃఖాన్ని తెచ్చుకుంటున్నారు. రోగాల ద్వారా, నష్టాల ద్వారా, వ్యాజ్యాల ద్వారా, దొంగతనాల ద్వారా నష్టం కలిగినప్పుడు ఆలాంటి నష్టం కలిగించిన వారే తమ దుఃఖానికి కారణమని మొత్తుకుంటారు గాని వాళ్ళు చేసిన కర్మే అందుకు కారణమని ఏమాత్రము తలంచరు గదా. ఒక [illegible] లక్షలు కొల్లు సంపాదిస్తున్నారు. ఎట్లా సంపాదిస్తున్నాడో? కేవలం సత్యం ధర్మం తప్పి నడుచుకొని మాత్రమే. ప్రతి మందికి ఉపయోగపడే రోడ్డు వెయ్యటం కంటే ఇంజనీర్లకు లంచాలిచ్చి రోడ్డు ఆదాయం గా వేస్తున్నారు. ఆలా ఆర్జించిన ధనం దుఃఖం తెచ్చే [illegible] ఉపయోగిస్తుంది.

శ్రీ స్వామి వారి బోధించిన సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురు సేవ ఎంత గొప్ప [illegible] కదా. అందరూ ధర్మం తప్ప సుఖ సంతోషాలు పొందాలని చూస్తారు. తాను [illegible] సుఖ సంతోషాలు చూస్తుండగానే దుఃఖాలు వస్తున్నాయి. ఈ వరకు [illegible] చెప్పడు, విద్యార్థి వద [illegible], డాక్టరు ధనవృత్తిగా వైద్యము కొరకు శ్రమించి చదివేడు, ఫీజులు [illegible] కుంటాడో ఆరోగ్యము పొందాలని చూస్తాడు. ఎంతో మంది ఆధ్యాత్మిక [illegible] స్తున్నారు. ఆధ్యాత్మిక [illegible] కూడా ఆ [illegible]


पहला मोड़ FIRST FOLD

నియమ పాలన శ్రద్ధ, పట్టుదలతో చేసే వారికి సహజంగా వచ్చే చాలా ముఖ్యమైన సందిగ్ధము-ఒడుదుడుకులు: నియమపాలనలో నిగ్రహించటం - శారిరిక అవసరాలను స్వీకరిమ్చటం మధ్యగల సున్నితమైన గిరి. ఆ అవగాహనను శ్రీ సార్ ఈ letter లో విశదపరుస్తున్నారు. అంటే కాక నియమ పాలన బాహ్య ఆడంబరం లేదామూడ-ఆచారం కాకుండా సరైన విధంగా చేయుటకు అవసరమైన మేలుకువను తెలుపుతున్నారు.

పూజ్య గురుబంధువులైన లక్ష్మక్క గారికి చి || సాయి కి శ్రీ స్వామివారి కృప సదా ఉండాలని ప్రార్ధిస్తూ పె. సు. వ్రాయటం. అమ్మా! శరీర అవసరాలకు చాపల్యాలు అని వాటికి చాలా గొప్ప భేదం ఉండి. చాపల్యాలు అంటే రుచిగా ఉందని రొజు తినే కంటే ఎక్కువగా తినటం. తనకు గొప్ప ఆకలి అయినట్లు దొంగ ఆకలి వస్తుంది. అది గుర్తించి ఇది నిజం ఆకలి అయితే ఒక అరగంట ఆగి తింటాను. ప్రస్తుతానికి రొజు తినే పరిమాణం (మోతాదు) తినెసాను. అనితినటం మానెయ్యటం.నేను చక్కర తినినట్లు తినకుండా ఆపెయ్యటం. ఒక అరటి పండు తిని ఆపాలి . మాయ నాదరి చేరకుండా చేయమని ప్రార్ధిస్తూ మాయనుకౌగలించుకోకూడదు.అరటి పండ్లు చూస్తె తినేస్తామని అరటిపండ్లె ఇంటికి తేకుండా ఉండటం చాపల్యాలను జయించటం ఎలా అవుతుంది.తన చుట్టూ బోలెడు అరటి పండ్లు ఉన్నా చూస్తూ కాగితాల వలే, కట్టెల వలె ఆడ పడేసి ఉండగలగాలి.ఉదా: జనక మహారాజు దగ్గర శుక మహర్షి ఉన్నట్లు. మిరెలాగైనా సుకుణ్ణి వంచించి కామోద్రేకున్ని చేయండి అని జనకుడు వేశ్యల్ని పంపాడు. ఆగదిలో ఎవ్వరూ లేరు. శుకుడు తప్ప. ఆ వేశ్యలు అర్ధ నగ్నంగా నృత్యాలు చేసి సుకుణ్ణి తాకి, లాగిముద్దుల వర్షం కురిపించినా ఆయన సిల వలే కూర్చున్నారు. అది చాపల్యములు నశించటం.స్త్రీలకు దూరంగా ఉంటూ సందు దొరికినప్పుడు మానసిక వ్యభిచారం చేయటం కాదు. అలాంటి బలహీనత ఉంటే అది తీర్చెసుకోవాలి కాని, అలాంటి వాటికి ఎన్నాళ్ళు దూరంగా ఉన్నా మనలోని ఆ వాసనలు నశించవు కదా.వాసనా త్రయము నశించాలి అంటారు. వాసనా త్రయము , ఈషణ త్రయము ఒకటే నను కుంటాను. లోకవాసన, శాస్త్ర వాసన, ఇంకొక వాసన ఎదో గుర్తు లేదు. మీరు చెప్పండి. దారేషణ, ధనేషణ, పుత్రేషణ- నియమిత కాలంలో స్మరణ కాదు మనకు నిరంతర స్మరణ కావాలి. నియమిత కాల స్మరణ లౌకికులకు. మనకు ఒకరు, అన్నా అనక పోయినా సాధకులమే. సాధనలో ఒకటవ తరగతి కాకున్నా ఇంకా క్రింది తరగతి వాళ్ళమైనా శ్రీ మాష్టారు చెప్పిన నిరంతర స్మరణ ఒక్కటే మనకు శరణ్యం కావాలి. స్మరణ అంటే ఓ దేముడో, ఓ దేముడో అనుకోవటం





కాదు. అది నామ స్మరణ. భగవత్ స్మరణ , నిరంతర భగవత్ స్మరణ ఉండాలి. కూరలు తరుగుతున్నాము. ఓ గురుదేవా ఈ కూరల రూపంలో శక్తిగా మీరుండి మా లోపలి వస్తున్నారు. ఆ శక్తి నీ ఈ శరీరం ద్వారా మీ స్మరణ చేసేందుకు వాడేటట్లు నాకు సహకరించండి. నాయి చెప్పుకొని తరగటం. దోవన నడుస్తున్నాము. ఈ భూమి నీ రూపమే . ఈ శరీరంనడిపిమ్చెందుకు అవసరమైన ప్రాణ చలనము మిరే, ఈ ప్రాణ చలనానికి సహకరించు ప్రాణ వాయువు మిరే అనుకుంటూ గురుదేవుని దివ్య విలాసాన్ని స్మరిమ్చాలంటారు శ్రీ మాష్టారు. శ్రీ స్వామి వారు దయ తలిస్తే మరొక జాబు వ్రాసేందుకు ప్రయత్నిస్తాను.


నియమ పాలన కాదు కఠోర నియమ పాలన చేస్తే స్వామికి – సార్ కు ఎంత సంతోషం కలుగుతుందో సార్ మాటల్లో:

Dear Sai !

పాతకాలపు యుద్దాల్లో యుద్దానికి వెళ్ళే సిపాయి కత్తికి పదును పెట్టుకుని వెళ్ళాలి.పదుని లేని మొద్దు కత్తిని తీసుకోని యుద్దానికిపోతే అపజయం తప్పదు. అంతే కాదు వానికి హాని జరుగవచ్చు. కనుకనిన్నిప్పుడు P. hD. అనే యుద్దానికి పంపారు శ్రీ స్వామి వారు. నీ ఆయుధం నీ మెదడు. దానికి బాగా పదును పెట్టుకోవాలి. మెదడు పదును పెట్టాలంటే మితాహారము ఒక్కటే మార్గము. ఆహారంలో నియమాలు పాటించాలి. నియమాలు కాదు. కఠోర నియమ పాలన అవసరం. కఠోరనియమపాలనచేసేవాళ్ళంటే శ్రీ స్వామి వారికి ఎంతో ఇష్టం. అంతమంది సేవకులలో రోసిరెడ్డిలాగా కఠోర నియమ పాలన చేసే వారే లేరు. అందుకే అంత గొప్పగా వారిని అనుగ్రహించారు. ఎంత గొప్పగా అనుగ్రహించారోనాకునీవు వ్రాయాలి. నీవు correct గా వ్రాస్తే సరే –తప్పనుకుంటే నేను వ్రాస్తాను. మొదటనీవు వ్రాయి. వాళ్ళు ఆగష్టు లో పరీక్ష పెడతాము అన్నారు. ఆ సిలబస్ అంతా ముందు గానే క్షుణ్ణంగా చదివి ఏ ప్రశ్న వచ్చినా ఎంతో గొప్పగామీ గైడ్ ఆశ్చర్యపోయేటట్లువ్రాసేటట్లు చూడాలి.అప్పుడు శ్రీ స్వామి వారికి అమనం సంతోషం కలిగించిన వారమై ఉంటాము. అంతే కాని మరి ఏ విధంగా ఉండలేము.అన్నం తినేటప్పుడు దోవ నడిచేటప్పుడు brushచేసుకునేటప్పుడుbathroom లోలెట్రిన్ లో రాత్రి పండుకునే టప్పుడు నామ స్మరణ చేస్తుండు. స్వామి మీరు నాకిచ్చిన పని మీకు ప్రీతి కల్గించేటట్లుచేసేటట్లు నన్ను అనుగ్రహించ వేడుకుంటున్నానుఅనిప్రార్థించు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో ఏ. సు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

నియమము–ఆహార నియమం ఏ రీతి ఉండాలో అది పాటించడానికి మార్గము ఏమో సార్ మాటల్లో:

om గొలగమూడి

16-07-2001

DearSai!

నీ అనుభవాలు చాలా బాగున్నాయి.Guide గా బాబా ఉండగా ఇక దిగులే లేదు. మనం తెలియక తప్పు చేయాలన్నా చేయనివ్వరు. "మీ ఇష్టం వచ్చినట్లు ఈ దేహాన్ని నడిపించు తండ్రి" అని హృదయ పూర్వకంగా ప్రార్థిస్తూ ఉండు. మిగతా విషయాలన్నీ వారే చూసుకుంటారు.


ఒకసారి తీపి పదార్థాలు వదిలేసావు. బాగుంది. ఇక చూచిన దాన్నంతా వదిలేయాలి అనుకోవటం మంచిది కాదు. చూచినదాన్నంతా తినాలి అనే కోరిక లేకుండా చూచుకో. సదోపవాసిగా ఉండేందుకు ప్రయత్నించు. సదోపవాసి అంటే భోజనానికి భోజనానికి మధ్య ఏమి తిననివాడు. ఉదయం టిఫిన్ తిన్నాక మధ్యాహ్నం భోజనం లోపల ఏమి తినక పోవటం. అలాగే మద్యాహ్నం భోజనం రాత్రి భోజనం మధ్య చాలా లేటుగా నిద్ర పోతావు కనుక ఏదైనా తిన్నా తాగినా ఒక టైం ప్రకారం తింటూ ఉండు. ఈనాటి కుర్రాళ్ళకు ఫార్మాలిటీ అని కర్టసి అనీ ప్రతి ఫ్రెండ్ ఆఫర్ చేసింది తీసుకోవటం ఒక ఫ్యాషన్ అయ్యింది. అది నీకు ఉంటే వదులుకో. ఈ మిత్రులెవ్వరూ మనకు గైడ్ గా ఉండి నడిపించలేరు. అంతే కాని చూచిన వాటినల్లా నియమంగా వదలవద్దు. చూచిన వెంటనే తినాలనే కోరిక లేకుండా చూచుకో. అలా వదలవలసి ఉంటే మన గైడే మనకు చెపుతారు. సందేహం లేదు. వారు చెప్పారంటే వెంట్రుక వాసి తప్పు చేసినా సహించరు. నీప్రార్థన తోటే All Pervading spirit సంప్రీతుడై మీ మిత్రుని ల్యాబ్ లో సంగీతం పెట్టకుండా చేసాడంటే ఆ ఒక్క అనుభవం చాలు.

నీ శ్రద్దనంతా నీ studies మీద కేంద్రీకరించు. సాయి నిర్వహించే విశ్వయజ్ఞం లో నీ పాత్ర ఎవ్వరూ నిర్వహించ లేనంత గొప్పగా నిర్వహించేటట్లు చూచుకో. Gas trouble గాని ఇతరత్రా ఆరోగ్య విధులు జాగ్రత్తగా చూచుకో. "యుక్తా హార విహారస్య" అన్నదే మనకు guideline. నేనేప్పుడు ఉపవసించి ఎరుగను. చదువులో మునిగిపో. అదే ఆయన సేవ. లెక్చరర్ గా ఎన్నో దీపాలను వెలిగించాలంటే మన దగ్గర ఎంతో సరుకు ఉండాలి. మన వంతు మనం కృషి చేస్తుంటే సాయి సహాయం ఎప్పుడూ ఉంటుంది. నీ letter లో నేను సమాధానం ఇవ్వని అంశాలు ఉంటే మరలా వ్రాయి. Postal envolpe పెట్ట కుంటే reply ఇవ్వనా?

శ్రీ స్వామి వారి ఆశీస్సులు మీకుండాలని ప్రార్థిస్తూ పె. సు.



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

సార్ తన నాశ్రయించిన, సలహా, సహాయం అర్థించిన వారిపై ఎంతటి ప్రేమ వ్యక్తం చేస్తారో కూడా ఈ letter లో చూడవచ్చు.

వర్ణాశ్రమ ధర్మానికి అనుసంధానమైన నియమ పాలన ఎంత అవసరమో ఎలాచేయలో సార్ మాటల్లో:

Om

గొలగమూడి,
20-12-99.


Dear Sai Siva

శ్రీ అనంతాచార్యులుగారు ఎట్లా నిష్కామకర్మ చేశారో నేను చూడలేదు. కానీ ఒక్క విషయం సత్యం, వారు తన పేషంట్లను ఇంత ఇస్తేనే వైద్యం చేస్తానని నేటి వైద్యులలాగ చెప్పేవారు కాదు. హుండీ పెడుతారు. వారి వారికి భగవంతుడు బుద్ధిపుట్టించినది వేసిపోతారు. ఒక్కరూపాయి మందు తీసుకున్న వారు వందరూపాయలు వేయవచ్చు, వందరూపాయలు ఖరీదు గల మందు తీసుకున్న వారు ఒక్క రూపాయ వేయవచ్చు. అసలు తనకు తన పిల్లలను పోషించేదాత ఆ భగవంతుడు, గనుక ఆ భగవంతుడు తనచేత చేయించుకున్న వైద్యాన్ని క్షుణ్ణంగా చేయడమే తన కర్తవ్యంగా భావించి చేశారు. ఆ రోజులలో సవరు బంగారు 50 రూ అలాంటి సమయంలో రోజుకు 300 రూ హుండీలో వచ్చాయంటే 6 సవర్ల బంగారం. అది ఈ నాటి ధరను బట్టి 18,000 రూపాయలన్నమాట రోజు రాబడి.

ఇదంతా దాచుకోలేదు. సాయివలె ఖర్చు చేసేవారు. తేనె, నెయ్యి, పాలు, పండ్లు, ఎండు ద్రాక్ష లాంటివి ఇంటి నిండా వచ్చేవట. అన్నీ పంచేసేవారట. తనకు తన బిడ్డలకని దాచు కోకుండా అన్ని విషయాలకు భగవంతుని మీద ఆధారపడి జీవించారు అని మాష్టారు చెపితే మాకు తెలిసింది. ఈ విషయాన్ని శ్రీ కృష్ణమాచార్యుల శిష్యులు వ్రాసిన ఒక గ్రంథంలో చదివాను. అలా నిష్కామ కర్మను త్రికరణ శుద్ధిగా ఆచరించబట్టే శ్రీ సాయినాథుడు వారికి 15 రోజులు పాటు భౌతిక దర్శనం ప్రసాదించారు.

"వాళ్ళుండే దాన్ని బట్టిగదయ్యా మనముండేది" అక్షరాల పరమ సత్యం. ప్రతి ఒక్కరికి అన్ని కాలాలయందూ వర్తిస్తుంది. మనం ఫ్రెండ్స్ అనే భావంతో మనలను బురదలోకి దింపేవారితో స్నేహం చేయడం చాలా అవివేకము. మంచి సహవాస మయితే పది రూపాయలిచ్చి కొనుక్కో. చెడు సహవాసమయితే పదిరూపాయలిచ్చినట్లు వదిలించుకోమని ఊరక చెప్పారా. విమర్శలు తగవని సాయి చెప్పినా మనం లెక్కచేయకుండా వింటుంటే ఆ మలినం మనకు చుట్టుకోకుండా పోతుందా? కనుక చాలా జాగ్రత్తగా ఉండాలి. అసలు లోకం ఎట్లాపోతే మనకేమి. మనం లోకం ఉద్ధరించగలమా? మన కర్తవ్యం మనం చేసుకుపోతే చాలు. వాదాలు, వంతులకు దూరంగా ఉండడం నేర్చుకోవాలి. ఒకటి రెండు మాటలే చెప్పాలి కానీ మన వాదాలు వంతులతో ఏమీ తెల్లవారదు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

"మైసూరు మహారాజు కనిపిస్తే ......................." నిజమే కదా! వారు పరమదయామయులే. ఆ దయను మనం అందుకొని నిలుపుకునే స్థితిలో ఉండవద్దు. కరెంటు ఉంది. దాని నుండి వెలుగు పొందాలంటే వైరింగు, స్విచ్ బల్బు అన్నీ సరిగా ఉండవద్దా, అంతే. సాయి దయామయుడే - అందరినీ ఉపాసనీ బాబాలాగ తీసుకువచ్చి ఎనిమిది రోజులు నడిచినా ఎనిమిది కిలోమీటర్లు నడవలేనట్లు చేశారా! ఆధ్యాత్మికత అనేది ఇరుపక్షముల పొందికతో రావలసిందేకానీ ఏక పక్షం కాదు. మనకు పుణ్యం సున్న అయినప్పుడు వారెంత ఇచ్చినా నిలుపు కోలేము. మాంసం పొందిన బ్రాహ్మణుడు దాన్ని నీటిలో పారేసినట్లు. మహాత్ముల దర్శనానికి పోయిన వారందరికీ ఒకే ఫలితమొస్తుందా? కొందరికి ఆ మహనీయుని చూడగానే సంతతధారగా కన్నీరు కట్టలు తెంచుకుంటాయి. కొందరికి రోమాంచితము, కొందరికి ఇంకా కాస్త స్వీటు పెట్టకుండా ఉంచుకున్నారే అని మరికొందరు ఈ సిగరెట్టు తాగే స్వామి దగ్గరకా మనం రావడం అని అనిపించడం, లేదా? కరెంటు అక్కడ ఉంటే దానిని తీసుకునే శక్తి ప్రకాశించే శక్తి బల్బుకు ఉండాలి. ఒకటి 80 volts మరొకటి 120 volts కనుకనే భగవద్గీత అంతా మన ప్రయత్నానికే ప్రాధాన్యం ఇచ్చింది. అలాగే యోగవాశిష్ఠం. భగవంతుడు మనకు చదువుకునే ప్రాప్తమిచ్చి చదువుకోమంటే భగవంతుడు ఇచ్చిన ఆ పని మాని నిరంతరం భజన చేస్తానంటే ఆయన ఏమి చేస్తాడు. ఆయన సంకల్పాన్ని నెరవేర్చాలి. అదిమన ముఖ్య కర్తవ్యం. అది పోతే అన్నీ పోయినట్లే. మహనీయులు మన అర్హతతో సంబంధం లేకుండానే అనుగ్రహిస్తారు. కానీ మనం మన అర్హత ఉన్నవరకే దానిని దక్కించుకుంటాము.

"ఇంద్రియాణాంహి చరతాం యన్మనో ను విధీయతే తదస్య హరిత ప్రజ్ఞాం వాయుర్నావ మివాంభసీ"

గాలిచేత పడవ యొక్క వేగం తగ్గిపోయినట్లు ఇంద్రియములలో చలించు మనసు యొక్క ప్రజ్ఞ హరించబడును అన్నారు.

ఆకలికి అన్నం కాని చిరుతిండి కాదు. చిరుతిండి జిహ్వాచాపల్యం వలన తింటాము. అది ఎంతమేరకు పోతే అంత లక్ష్యశుద్ధి కుదురుతుంది. మనలో జరిగే ప్రతి భావస్పందనకూ కొంత శక్తి ఖర్చవుతుంది. చిరుతిండ్లవారికి శక్తంతా దానికే స్రవతుంది. ఇక లక్ష్యం కొరకు చేసేదేముంది. నిజంగా లక్ష్యశుద్ధి గలవారికి చిరుతిండ్ల విషయం గుర్తేరాదు.

మానవులకు (1) బ్రహ్మచర్యాశ్రమము (2) గృహస్థాశ్రమము (3) సన్యాశ్రమము (4) వానప్రస్థాశ్రమము (5) ఆశ్రమ ధర్మాలు లేని అతి ఆశ్రయము అని ఉన్నాయి.

భగవంతుడు మనలను ఏ ఆశ్రమంలో ఉంచితే ఆ ఆశ్రమ ధర్మాలు పాటించాలి.

బ్రహ్మచారులు - అంజనేయస్వామి వారిని ఆదర్శంగా తీసుకుని అష్టవిధ బ్రహ్మచర్యం వహించాలి. అంతేగాని గృహస్థ ధర్మాలు, వానప్రస్థ ధర్మాలు పాటించరాదు. భగవంతుడు మన నుండి కోరిన విద్యాప్రావీణ్యం గడించి భగవంతుని ఆవిద్యతో ఆరాధించాలి. అనంతాచార్యులవలె అందరిలోని పరమాత్మను వారివలె ఆరాధించాలంటే ముందు విద్యా ప్రావీణ్యం సంపాదించాలి. అన్యచింతలు లేకుండా విద్యార్థ్యాసలో ఉంటే అన్నీ అవే వస్తాయి. గృహస్థు గృహస్థుగా ఉండాలి.

భగవంతుడు నిర్దేశించిన పని ఆయనకు తృప్తికరంగా నిర్వహించాలి. పారాయణ, పూజలు చేస్తే మనం ముందుకు పోతామని కఠినంగా శరీరాన్ని కష్టపెట్టరాదు. (ఆంధ్రయోగులు అను గ్రంథంలో మాణిక్య ప్రభుశిష్యురాలు, దిగంబరయోగిని చెపుతారు).

దీన్ని మాష్టరుగారు ఆచరించి చూపారు. తాను టిఫిన్ తినకుంటే అమ్మగారు తినరని నిత్యం ఇడ్లీ తినేవారు. మాష్టరుగారి ఉచ్ఛిష్టమని అమ్మగారు నిత్యం రెండు ఇడ్లీలు స్వీకరించేవారు. అంతేకానీ సాయిని మెప్పించాలని నిరాహారి కాలేదు. మనం కఠిన నియమాలు పెట్టుకొని శరీరం శుష్కింప చేసుకుంటే సాయి మెచ్చుకుంటారా? అతిగా తినవద్దన్నారు కాని నిరాహారులు కమ్మనలేదు. గృహస్థుగా తన విధి నిర్వహించాలి. అదీ సాయి మెచ్చుకునేటంతగా చేయాలి. గృహస్థు - సన్యాసి ధర్మాలు పాటిస్తానంటే సరిపోతుందా? ఇంట్లో అందరినీ భగవంతుని రూపాలుగా చూస్తాను, సేవిస్తాను అని నిత్యం ప్రమాణం చేయడమే త్వమేవ మాతాచ పితాత్వమే అన్న ఆరతి పాటలోని అర్థం. అలా చేయాలి సేవించాలి గాని పాట మాత్రం పాడి గృహనిర్వహణలో లోపం చేస్తానంటే సాయి ఏనాడైనా ప్రశ్నించరా? ఎదురుగా వచ్చి ప్రశ్నించకున్నాగాని ఆ లెక్క అలాగే ఉంటుంది బాకీ పడి.

నీవు చక్కగా చదువుకుని తల్లిదండ్రులను సుఖపెట్టాలి. తల్లిదండ్రుల రూపాలలో సాయి ఉన్నారని నిరంతరం గుర్తుపెట్టు కోవాలి. నిత్యం పూజ, పారాయణ వీలైనంతవరకు చెయ్యి. నీవు చక్కగా చదవడం సాయికి చేసే పూజ అవుతుంది. అదే నిజమైన పూజ. అలా ఆర్జించిన విద్యద్వారా అనంతాచార్యులు చేసినట్లు నిష్కామకర్మ చెయ్యి. ప్రతి విషయం మాష్టరు చక్కగా బోధిస్తారు. ఆయన వాణి వినిచూడు.


శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా కలుగువలెనని ప్రార్థిస్తూ

మీ

పెసల సుబ్బరామయ్య

**మన మానసిక శక్తికి– ధర్మాచరణకు నియమపాలన ఏ రీతి ముఖ్యమో సార్ అనుభవాలతో :**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గొలగమూడి

20-05-2005

Dear Sai !

శ్రీస్వామివారు ప్రేమించిన శిష్యులు - పోలిరెడ్డి, జాతకాల రామానాయుడు, రోశిరెడ్డి, వక్కెమ్మ, తులసమ్మ వీళ్ళందరిని ఎందుకు ఎక్కువగా ప్రేమించారు? వారి యొక్క కఠోర నియమ పాలన, రెండవది శ్రీస్వామివారి ఆజ్ఞను ఎంత కష్టమైనా ఆచరించడం. నేను వారి ఆజ్ఞలను కఠోర నియమపాలనగా పాటించలేదని సామ దాన భేద దండోపాయాలు నాపైన ప్రయోగించారు. మొదట చిన్నతప్పయినా తప్పేనని చెప్పారు. ఆ తర్వాత స్వప్నాల ద్వారా బెదిరించారు. అప్పటికీ వినకుంటే విపరీతంగా ఆయాసం పెట్టారు. అంతేగాక నా తప్పేమిటని అడిగితే నీకు కఠోర నియమపాలన లేదని చెప్పారు. ఆ తర్వాత మరలా చాపల్యములు నశించనదే వెయ్యి సంవత్సరాలు తపస్సు చేసినా ఉన్నచోటనే ఉంటావని చెప్పారు. అది వారి అనంత కరుణకు నిదర్శనం. జిహ్వాకు లొంగితే ఏ పని చేయాలనే బుద్ధి పుట్టదు. మనస్సు చేయమన్నపని మీద ఉండక అన్య చింతలకు లోనవుతుంది.

శ్రీ స్వామివారు మనలను నడపడము అంటే ఇలా చేయండి అని చెపుతారు కాని మనం మొరటుగా ప్రవర్తిస్తే పోయే వాళ్ళను పోనిచ్చేదే గదయ్యా అని ఊరుకుంటారు. శ్రీ స్వామివారి నుండి దూరమైన సేవకులంతా జిహ్వాకు దాసులైన వారే .దానిపై )జిహ్వాపై( విజయము సాధించిన వారే శ్రీ స్వామి వారి కృపకు పాత్రులైనారు .ఈ నాలుక మనలను నట్టేట ముంచుతుంది. కలియుగంలో కలి పురుషుడు గుహ్యేద్రియం, నోరు రెండు చేతులతో పట్టుకున్నట్లు గురుచరిత్ర వివరిస్తుంది .అది పరమ సత్యం. శ్రీ స్వామివారి ఆశీస్సులు నీకు ఉండాలని ప్రార్థిస్తూ

\- మీ పె. సు.

**విద్యార్థులకు)సాధకులకు (ముఖ్యంగా అవసరమైన నియమ పాలన:**

బాబా దగ్గర పూజ చేశాక ఏమని దండం పెట్టాలో నాకు తెలియదు. కాని నేను మాత్రం చిన్నప్పటి నుండి ఇప్పటివరకు ఒకటే దండం పెడుతుంటాను. నన్ను మనిషిగా పుట్టించావు. ఏమి చేయాలో తెలియదు. నాద్వారా నీ సంకల్పమేమిటో నెరవేర్చుకో నేను నీ సంకల్పం నెరవేర్చేటట్లు నన్ను అనుక్షణం నడిపించు అని మాత్రం ప్రార్థిస్తుంటాను.

సాయినాధుని చరిత్ర పారాయణ చేశాక అంటే వారు చెప్పినవి ఆచరిస్తుంటే సత్వం పెరుగుతుంది. అన్నం తినేటప్పుడు తప్పక నామస్మరణ చేయి. పడుకునే ముందు నామస్మరణ, నిద్రలేస్తూనే నామస్మరణ ఇలా చేస్తూ పోతే సాయియే మనలను గమ్యం చేరుస్తారు.

అష్టవిధ బ్రహ్మ చర్యం అంటే (1) పురుషులు స్త్రీలను గాని వారి చిత్రపటములను గాని చూడరాదు. లక్ష్మణస్వామికి సీతాదేవి నగలు చూపించి ఇవి సీతవేనా అని అడిగితే నేనెప్పుడూ ఆమె పాదాలకు మొక్కేవాణ్ణి గనుక ఈ కాలి అందెలు ఆమెవే. మిగిలిన నగల విషయం తెలియదు అన్నాడుట. మరి ఇప్పుడు సినిమాలయుగంలో ఇది సాధ్యమా? ఏమో? ఎవరికి వారే నిర్ణయించుకోవాలి. ఇట్లే స్త్రీలు కూడా. (2) స్త్రీలతో సంభాషించరాదు (3) శారీరక సంబంధం ఉండరాదు (4) అలాంటి దాన్ని మానసికంగా కోరరాదు (5) అలాంటి విషయాలు కంటితో చూడరాదు (6) చెవులతో వినరాదు (7) ఇతరులు అలా చేసేటప్పుడు చూడరాదు (8) అలాంటి సంభాషణలు వినరాదు.

ఇవన్నీ ఈ సినిమా రోజులలో సాధ్యమా? ఆచరించే వారికి సాధ్యమేమో.

నీవు చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తు గల్గి పదిమందికి నీడనిచ్చే వాడివిగా తయారయ్యేటట్లు చేయమని సాయిని ప్రార్థిస్తూ,

మీ
పెసల సుబ్బరామయ్య

ఓమ్

చిరంజీవి సంపత్‌గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్థిస్తూ పె.సుబ్బరామయ్య వ్రాయడం.

ఏ విషయంలో కూడా అతి పనికిరాదు. తిండి విషయంలో మితాహారం విద్యార్థికి తప్పనిసరి. నాలుకను వదిలామంటే మనలను బురదగుంటలో తోస్తుంది. నాలుక దాటితే ఆ తర్వాత ఏమీ లేదు. ఆలా తినాలనుకోవడం తినడం ఇంద్రియలోలత్వమంటారు.

ఇంద్రియాణాంహి చరతాం యన్మనోనువిధీయతే
తదస్య హరీత ప్రజ్ఞాం వాయుర్నావ మివాంభసే

ఇంద్రియములలో అనగా నాలుక, చర్మము, కన్నులు, చెవులు మొ|| వాని కోరికలు తీర్చు మనస్సు శక్తి నశించును. ఎలాగంటే నీటి మీద ప్రయాణము చేయు పడవ యొక్క వేగమును గాలి హరించునట్లుగా అని చెప్పారు. నీ చదువు పూర్తయినంత వరకు నీ వివేకముతో అవి విచ్చలవిడిగా తినాలి అనే కోరకను చంపాలి. అదొక్కటే మార్గము. కోరిక పుట్టనే కూడదు. మనసులో కోరిక కలగడము వేరు అనుభవించడము వేరు కాదట. మనస్సులో కల్గినా తినినట్లే లెక్క అంటారు భగవద్గీతలో మరియు పాకలపాటి గురువుగారు ఇదే మాట ఒక బీడీ కాల్చుకోవాలనే భక్తుడితో అంటారు.


సినిమాలు ఎప్పుడో నెలకో రెండు నెలలకో చూడడం కూడా తప్పే కానీ నిగ్రహించుకోవాలి. అంతేగానీ అదే పనిగా చూడడం చాలా తప్పు. మనం సినిమాకిచ్చే డబ్బంతా బ్లాక్ మార్కెటర్ల సంచిలోకి పోతుందన్నారు మాష్టారు. అది మొదలు ఇప్పటికీ నేను 2 సినిమాలే గత 25 సం||గా చూచాను. (1) సాయిబాబా (2) లవకుశ. నిజజీవితంలో లేనివన్నీ కల్పించి చూపుతారు సినిమాలో. అలాంటి కల్పితాలను చూచి మనం కూడా అలాంటి చెడుకు మొగ్గుతాము. విద్యార్థి దశలో వీటికి దూరంగాకుంటే మీ తల్లి దండ్రుల ఆశలనే కాదు నీ గమ్యం మరిపించి నిన్ను అదోగతి పాలు చేస్తాయి. నీ వివేకమే వీటికి మంచి మందు.

శ్రీ స్వామి ఆశీస్సులతో
పె.సుబ్బరామయ్య.

**ముఖ్యంగా యుక్త వయస్సులో ధర్మాచరణ తప్పే సన్నివేశాలు నుండి క్షేమంగా గమ్యం చేరుటకు సార్ సూచించిన మార్గం–**

**నియమంతొ కూడిన నిగ్రహం :**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గొలగమూడి
07-11-2001

Dear Sir,

కాలన్నీ బట్టి ధర్మాలు మారుతాయి. ఆ రోజులలో బ్రహ్మచారి ధర్మాలు అలా ఉండేవి. ఈ రోజులలో అందరూ అలా నడుచుకోవడం కుదరదు. గురువుచెంత వేదాధ్యయనం చేయడం సమావర్త హోమం చేయడం ఈ రోజులలో అందరికీ సాధ్యం కాదు. కానీ ప్రతివారు ధర్మబద్ధంగా నడుచుకోవడం అనే ధర్మం ఆదరణపూర్వకంగా అవరించినట్లయితే వారి జీవితాలు ఎంతో ఆనందంగా ఉంటాయి.

మన ఆలోచనలు, పనులు, మాటలు అనుక్షణం భగవంతుడు సాక్షీభూతుడుగా రికార్డ్ చేస్తున్నాడనే సత్యాన్ని సంపూర్ణంగా నమ్మి నడుచుకోవాలి. ఆ అమ్మాయి విషయంలో నీవు తప్పుగా భావన చేసి ఉంటే ఆ తప్పును క్షమించమని బాబాను ప్రార్థించు. నీవు చేసిన తప్పుకు ప్రాయశ్చిత్తంగా వరుసగా రెండుపూటలు భోజనం చేయకుండా ప్రార్థనలో ఉండు. ఆ కరుణామయుడు క్షమిస్తాడు. ఆమెకు నిజంగా వివాహ మయిందని ఈ పాటికి తెలిసిపోయి ఉంటుంది కదా? ఆనంద మయమైన జీవితం కావాలని కోరుకోవడంతో సరిపోదు. మానసికంగాను క్రియారూపంలోను, వాచకరూపంలోనూ ధర్మ బద్ధంగా అనుక్షణం జీవించడం అలవాటు చేసుకోవాలి. ఆమె మన చెల్లెలే అయివుంటే మరొకరు నీలాగ ప్రవర్తిస్తే నీకెలా ఉంటుందో ఆలోచించు. గనుక మరలా అలాంటి పొరపాటు చేయనని బాబాకు చెప్పుకో. మరొకసారి పొరపాటు పడకుండా నడుచుకో. ధర్మమే జగతికి మూలం. ధర్మమే భగవంతుడు.

నమస్తే
పెసల సుబ్బరామయ్య

గొలగమూడి
21-05-2002

Dear Sir,

నీలెటరు చేరింది. నీ జీవితం నీవనుకున్నట్లు చాలాతేలికగాను నీచంగాను లేదు. ప్రతివక్కరికీ తన తప్పు తెలుసుకోకుండా మూర్ఖంగా జీవించడమంటేనే చీకటి బ్రతుకు. నీతప్పు తెలుసుకున్నావంటే లైట్ వేశావని అర్థం. ఇక ఇల్లు సర్దుకోవడమే కావలసింది.

ఇల్లు సర్దుకోవడానికి గట్టిపట్టుదల కావాలి. ఇది రావాలంటే గురుస్మరణే అవసరము. గురుస్మరణంటే అందరు మహనీయుల రూపాలలో ఉన్న విశ్వగురుని దివ్యలీలలు స్మరించడమే మన వయసు చాలా ఎక్కువ voltage గల యంత్రం వంటిది. దాన్ని నియంత్రణతో ఉపయోగించకుంటే చాలా నష్టపోతాము. ఒకసారి నష్టపడ్డాక ఇక తిరిగి ఆ నష్టాన్ని బర్తీ చేయలేము. గనుక నియమపాలన చాలా అవసరం.

నియమపాలన కాదు కఠోర నియమపాలన అప్పుడే మనం సద్గురు కృప పొందగలము. మీరు చెప్పిన పులి విస్తరాకులు ప్రపంచం నిండా ఎక్కడబడితే అక్కడే కావలసినన్ని ఉన్నాయి. అసలు అలాంటి వ్యక్తులతో స్నేహమే పనికి రాదు. మనలను బాగుపరచినా, చెడగొట్టినా స్నేహమే పనికి రాదు. మనలను బాగుపరచినా, చెడగొట్టినా స్నేహితులే కారణము. గనుక ఈ సత్యాన్ని బాగా మననం చేసి పది రూపాయలు పోయినా మంచి వారి స్నేహం చేయి. పదిరూపాయలు పోయినా ఫరవాలేదు చెడు స్నేహం వదిలేసెయ్.

ప్రతి నిత్యం సరైన టైంలో నిద్రపోవడం, సరైన టైంలో నిద్రలేచి నిత్యకృత్యాలు తీర్చుకోవడం చాలా ముఖ్యము. స్నేహితులంతా చెడిపోయిన వానిని చూచి నవ్వుతారు. అంతేగాని ఏ సహాయము చేయలేరు. కానీ సద్గురువొక్కరే మనలను అన్ని వేళలా రక్షించి కాపాడుతారు. నీకు సద్గురు కృప ఉంది గనుకనే U.S. కు వెళ్ళే యోగం పట్టింది. మన నియమపాలనలో ఏ లోపం వచ్చినా సద్గురుని కృప అంతమేరకు పోగొట్టుకుంటామని ఎందరి అనుభవాలో తెలుపుతున్నాయి. ఈ విషయంలో నీవు చాలా జాగ్రత్తగా ఉండు. ధర్మం, ధర్మం, ధర్మం ఇది మాత్రమే. సద్గురుని మెప్పిస్తుంది. ధర్మం తప్పినాక main line తో electrical contact పోయిందన్నమాట. అది పోతే మన మెందుకూ పనికిరాము.

భట్ గారి విషయం మనసులోకి రానివ్వడమే దోషము. వారు నీతో మాట్లాడతారని ఎందుకు ఊహిస్తున్నావు. మాట్లాడితే కూడా ధర్మం ప్రకారం ఉండాలి. కానీ అనవసరమైన అపేక్షలు పెంచుకోవడం <u>అధర్మం</u>. ఈ వివాహానికి పెద్దల అనుమతిగాని సద్గురుని ఆదేశంకానీ లేవు గనుక బాగా దూరం ఉండు. సద్గురుడు

ఆదేశిస్తే ఆయననే జరిపించమని చెప్పి నిర్భయంగా ఉండు. నీవు వారితో నోరు జారి ఎక్కువగా మాట్లాడవద్దు. Control your spirits. ఇది ముఖ్యం. శ్రీ స్వామి వారికి నీ బాధలు విన్నవించుకో. నీ లెటర్ శ్రీ స్వామి వారి సమాధి మీద ఉంచాను. అన్నీ వారే చూసుకుంటారు. Be brave and devoted to Sadguru.

Yours Lovingly,
పెసల సుబ్బరామయ్య

**భగవత్ కృప పొందదలచుకున్న వారు నియమాలు ప్రత్యకంగా పెట్టుకునేవి పాటించేవిగా కాక అలవాటుగా ఎలా ఉండాలో సార్ మాటల్లో:**

గొలగమూడి

Dear Rajkumar!

<u>సాయికృప పొందాలంటే</u>

1. మన అలవాట్లన్నీ మార్చుకోవాలి.


2. ఎవరితో మాట్లాడ కూడదు. మాట్లాడితే సాయిని గురించి మహనీయుల గురుంచి మాట్లాడాలి.

3. మన అలవాట్లన్నీ క్రమబద్ధం చేసుకోవాలి
4. ఎప్పుడంటే అప్పుడు, ఎక్కడంటే అక్కడ ఎవరు పెడితే వారి దగ్గర తినడం మానాలి.
5. సినిమాలు బొత్తిగా మానాలి. సినిమాలు మానమంటే కొందరికి అదొక పిచ్చిదోరణిగా ఉంటుంది. మరి సాయి కృప ఎలా వస్తుంది. సాయికృప ఉండే వారంతా సినిమాలు చూడడం లేదా అంటావు. వాళ్ళు రూపాయి పొందవలసిన చోట ఒక పైసా పొందుతున్నారు.

6. నిత్యం పూజ, పారాయణ రోజూ ఒకే సమయంలో చేయాలి, వీలున్నప్పుడు చేస్తానంటే సాయి కూడా వీలున్నప్పుడు మనవైపు చూస్తాడు.

7. రోజుకు 24 గంటలు అందులో ఒక అరగంట సాయికి సమర్పించకుండా ఆయనను ఇది చెయ్యి అది చెయ్యి అని అడగడం ఎలా వీలౌతుంది. మనం ఏమారిన క్షణంలో కూడా ఆయన మనలను రక్షించాలి. మనం మాత్రం వీలున్నప్పుడు ఆయన వైపు చూడాలి. ఇది మంచిది కాదు. పారాయణ, మననం చాలా ముఖ్యం. ఈ మననం ద్వారా మనలోని రాగ, ద్వేషాలు పలుచబడతాయి. ఇలా ఏదో ఒకటి చేస్తుంటే కొంత కొంత అభివృద్ధి ఉంటుంది.

పెసల సుబ్బరామయ్య.






**కఠోర నియమ పాలన అంటే ఎలా ఉంటుందో ఉండాలో స్వామి పాటించిన విధం సార్ చూసి చెప్పిన సన్నివేశాలు -స్వామికి సంపూర్ణ శరణాగతి చేసిన వారిని నడిపించే విధం – సార్ అనుభవాలతో:**

గొలగమూడి

పూజ్యగురుబంధువులైన శ్రీమతి భవానీ గార్కి ఆ రూపంలో ఉన్న శ్రీ స్వామి వారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు. అమ్మా! మీరెంతో అభిమానంతోను వాత్సల్యము తోను పంపిన మందు చేరినది. అవసరమైనపుడు వాడుతాను. ప్రస్తుతం చాలా ఆరోగ్యంగా ఉన్నాను. జనవరి 2 వ తేది నుండి అలాగా ఆయాసం పెట్టినన్ను ఎంత చక్కగాను గొప్పగాను సంస్కరించారో నేను ఇక్కడ చెప్పలేను. ఇన్ని సంవత్సరాలుగా అర్థంకాకుండా ఉన్న అనేక విషయాలు అరమరికలు లేకుండా విప్పిచెప్పారు. చెప్పడమేగాక ఎంతో ఆచరించేటట్లు చేస్తున్నారు. శ్రీ మాష్టారు గారు శ్రీ స్వామి వారు శ్రీ సాయి వేరు కారని స్పష్టపరిచారు. 2 సంవత్సరాల క్రిందట శ్రీ మాష్టారు నన్ను మూడు సార్లు మందలించినా దున్నపోతు తత్వంగల నాకు ఆ సందేశములు అర్థం అయినట్లే ఉన్నా ఆచరణకు రాలేదు. ఆచరించని సందేశములు అర్థంకానట్లే లెక్క. వారు ముగ్గురు ఒకటే కనుక వారిని నేను ట్రినిటీ అంటే త్రిమూర్తితత్వమని పిలుస్తున్నాను.

ఈ ఆయాసంలో నా తప్పేమో చెప్పమని కష్టపడ్డాను. "దారం తెగిపోకుండా చూచుకుంటే నేనెపుడూ మీదగ్గరే ఉంటుండ్రాయ్యా" అని ఎంతో స్పష్టంగా తెలుపుతున్నారు. దారమంటే చేతికి కట్టుకున్నది కాదు. మానసికంగా వారితో సంబంధం అన్నమాట. నా దారం ఇట్లా తెగిపోతున్నదెందుకు స్వామీ అంటే 2 సంవత్సరాల నాడు మాష్టరు చెప్పింది చేస్తున్నావా? అని చెపుతున్నారు. శ్రీ మాష్టరు 2 సంవత్సరాల క్రిందట ఏమి చెప్పారు? ఇది సాయి మాష్టరు నిలయంలో గోడమీద రంగుతో వ్రాయించారు శ్రీ మాష్టర్ అది


1. ఇచ్చిన సదవకాశం సద్వినియోగం చేసుకోకుంటే బూడిదై రాలిపోతావు.
2. మాయ ఎవరినీ తనంతట తానుగా తనను అతిక్రమించనివ్వదు. నీ ప్రత్యేక ప్రయత్నము ద్వారా మాయను దాటవలసిందే.
3. శ్రీ స్వామి వారిని వెంబడిస్తే నీకు భుక్తికి, ముక్తికి ఢోకాలేదు అన్నారు. మరి శ్రీ స్వామి వారిని నేను వెంబడించలేదా అని నాకు సంశయము.

వెంబడించనే లేదని వారి తిరుగులేని నిర్ణయం. నేనేమి ఆచరించలేదో తెలుపుతున్నారు.

1. కఠోరమైన నియమ పాలన నాకు లేదు. శ్రీ స్వామి వారు మూడు రోజులు గడచినా తాటి ఆకు రేక లేదని గంజీ ముట్ట లేదు. నాల్గవరోజు సేవకులు రైలు దిగి ఒక గ్రామంలో కత్తి తీసుకుని తాటాకు కొట్టి రేక తెస్తేనే గంజి త్రాగారు. మరి నేను అవసరాన్ని సమయాన్నిబట్టి మాత్రమే నియమపాలన సాగిస్తూ చాలా గొప్పగా పాటిస్తున్నట్లు కీర్తివహించు చున్నాను.



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

2. వర్షం వచ్చి పూర్తిగా తడిసి గడగడ వణుకుతున్నా ఇంట్లోకి రాకుండా బయట ఉన్నారు. సేవకులంతా, ఇంట్లోనే ఉన్నారు. ఇక చూడలేక వారికి గూడ అడ్డం పెట్టారు.
3. వర్షం వల్ల నిప్పు ఆరిపోతుందనే భయం లేకుండా బొంత చెట్టుక్రిందనే అగ్ని హోత్రం సాగించారు. ఇలా వారి కఠోర నియమ పాలన వ్రాస్తుంటే ఒక గ్రంథం అవుతుంది. వారి లాంటి పరిపూర్ణ వైరాగ్యం అబ్బిందా నాకు. లేనే లేదు. ఉద్యోగం వదిలాడని కీర్తి తప్ప వారిలాంటి వైరాగ్యమే లేదు.
4. ఇతరులను విమర్శించడం పంది మలభక్షణం చేయడంలాంటిదని సాయి చెప్పినా ఈ పంది దానిని సంపూర్ణంగా మాననే మానలేదు.
ఇలాంటి ఎన్నో విషయాలు ఆయసం తరువాత బాగా తెలుస్తున్నాయి. గుడ్డిలో మెల్ల శ్రేష్ఠమన్నట్లు ఆచరించే ప్రయత్నమైనా చేస్తున్నాను.
5. శ్రీ స్వామి వారు మితాశనాయనమ: అంటే మితమంగా ఆహారము ఔషధమువలె స్వీకరించు వారు అని అర్థము మరి నేను అమితాశనాయనుడను.

ఆహారం విషయంలో నా పాకులాట ఎంతదో మీకెలా తెలుస్తుందమ్మా అది నాకు తెలుసు శ్రీ స్వామి వారికి తెలుసు. కనుక వారు చిన్న తప్పయినా తప్పేనని చెప్పారు. అంతేగాక రెండుసార్లు స్వప్నం ద్వారానా ఆహారం పాకులాట తగదని బోధించారు. స్పష్టంగా తెలుస్తూనే ఉంది. నేను ఆచరించితే కదా!

శృతిమించి రాగాన పడిందని తలచారు కనుక 02-01-2000 రాత్రి నుండి ఒకవైపు పట్టకారుతో తొడపట్టుకుని నలగ కొడుతూ మరొక వైపు ఆచరించకుంటే నీకు బాధ తప్పదని స్పష్టపరుస్తున్నారు. దారం తెగిపోకుండా ఉంటే సరేసరి లేకుంటే ఇక చూసుకోండి, ఆహా! ఎంత బాధ పడినా అంత సంతోషంగా ఉందమ్మా, ఎందుకు? కొంతకు కొంతైనా బాగా ముందుకు నెడుతున్నారు కనుక.

శ్రీ స్వామి వారికి మనసులో ఈ జగత్తుపట్ల ఉదాసీన భావం తప్ప ఎలాంటి బంధమూలేదు. మరి నాకు ఆత్మలో ఎంతో బంధముందని నాకు తెలియకున్నా వారికి తెలుసు. భార్య, బిడ్డ, కూతురు, మనుమడు, అల్లుడు వీళ్ళందరినీ కాపాడేది శ్రీ స్వామి వారా? లేక నేనా? పైకెన్ని చెప్పినా ఆత్మలో వారి ఎడల రాగం ఉంది. అది చావనిదే సాధనే లేదంటారు శ్రీ మాష్టారు. వారు ఏమి అవుతారో, ఏమి తినాలో అవి అన్ని అనుభవానికి వచ్చితీరుతాయి. కానీ మన రాగం వల్ల కాదని సుస్పష్టంగా తెలుపుతున్నారు. మీలాంటి ఆత్మీయులనే కాక కొండంత అండయైన శ్రీ స్వామి వారిని చూపించిన శ్రీ మాష్టారిగారికి దండప్రణామములు.

కష్టాలు కూడా అనుగ్రహానికి గుర్తు.

నమస్కారములతో
పెసల సుబ్బరామయ్య.


---

**శ్రీ నాగేశ్వర రావు గారు దమ్మపేట వారికి స్వామి తోను శ్రీ సార్ తో గల అనుబంధాలను అనుభవాలను ఇలా పంచుకుంటున్నారు.**

సుమారు 1983 సంవత్సరంలో స్వామి దర్శనానికి మొదటిసారి మావూరు దమ్మపేట సత్సంగ సభ్యులు లక్ష్మి గారు మొదలగు కొందరితో నేను గొలగమూడి వచ్చాను. అప్పటికి భక్తులకు నీటి వసతి కానీ, మరుగుదొడ్లు కానీ, భక్తుల నివాసయోగ్యంగా కానీ ఏమీ లేవు. స్వామి మందిరం లోపలి దారిలోనే ప్రదక్షిణలు చేసేవారు. ఇంకేం కట్టడాలు లేవు. శ్రీ సార్ ను సత్సంగ సభ్యులందరం కలిసినప్పుడు, ఎచటి నుండి వచ్చారు ? అని విచారించి, మా అందరికీ సామాన్లు పెట్టుకోవడానికి వాళ్ళ ఇంటిని స్టోర్ రూమ్ లా చేశారు. అంతేకాక లేడీస్ కి బాత్రూములు వినియోగించుకోడానికి, మా ఇతర అవసరాలకు తల దాచుకోవటానికి ఇంటిని ఇచ్చారు. అంతేకాక స్వామితో వారికి గల అనుబంధాన్ని, గడిపిన సన్నివేశాలను హృదయానికి హత్తుకునేలా చెప్పారు. "శ్రీ భరద్వాజ మాస్టర్ బోధామృతం" అప్పటికి వెలుగులోకి రాకున్నా, ఆ వ్రాత ప్రతి నుండి కొన్ని సంఘటనలు వివరించేవారు. వారి ప్రేమ, మానవత్వదృష్టి, గృహస్తుగా ఉండి అంతటి పరోపకారం, భక్తులకు సేవ చేయడం మా హృదయాన్ని ఆకట్టుకున్నాయి. వారి మాటపై విశ్వాసం కూడా ఏర్పడింది.

శ్రీ సుబ్బరామయ్య సార్ అప్పట్లో ఖచ్చితంగా ఉదయం రెండు గంటలకు వెళ్ళి అభిషేకం, పూజ చేస్తుండటం, శ్రీ మాష్టారి మాట "కాలం-మనసు భగవంతుడు మన నుండి కోరేది" అని చెబుతుండడం నాకు నాటుకున్నాయి. దమ్మపేట లో సత్సంగంకి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

కూడా హాజరవుతుండడం వల్ల  బాబాపై, స్వామిపై కొంత భక్తి విశ్వాసాలు ఏర్పడ్డాయి. కానీ నాకు చాలా ముందు నుండి అలవాటు పడిన ఒక దురలవాటు ఉండేది.  Baba అది హెచ్చరించడమే కాక, మాన్పించడం చాలా చిత్రంగా జరిగింది.

2000 సంవత్సరంలో ఒకసారి నేను ఖమ్మంలో ప్రయాణమై దమ్మపేట వచ్చే బస్సు ఎక్కుతుండగా ఒక వ్యక్తి వచ్చి "నీకు ఒక వ్యసనం ఉంది. అది మానుకుంటే మీకు ఎంతో మేలు జరుగుతుంది. నీ వల్ల ఎంతో మంచి పనులు జరుగుతాయి" అన్నారు.  ఆ వ్యక్తి నాకు పరిచయం లేకపోవడమే కాక అంతకు ముందు కానీ , తర్వాత కానీ నేను ఎప్పుడూ చూడలేదు. నేను బస్సు ఎక్కి ఎందుకు ఇలా చెప్పారు అని ఆలోచిస్తే నేను పేకాట సమయం, సందర్భం లేకుండా ఎందరు చెప్పినా వినకుండా ఆడడం గుర్తు వచ్చింది.  చిత్రంగా అది మొదలు నాకు పేకాట ఆడాలి  అనిపించలేదు. ఫ్రెండ్స్ కు ఏవో మాయమాటలు చెప్పిన కొద్ది రోజులకి ఆ వ్యసనం సమూలంగా నిర్మూలమవటమే గాక పేకాట ఆడే చోటుకి కూడా ఏనాడూ వెళ్ళలేదు.


సార్ మాట "నిర్ణీత కాలం-మనసు ఇవ్వటం" కూడా లోతుగా నాటుకోవడం తో రోజు ఉదయం పది నిమిషాలు, సాయంత్రం పది నిమిషాలు బాబాకు ఇవ్వడం నియమంగా జరిగేది. ఆ సమయం  ఇవ్వకుంటే ఆ రోజు మరు పూట  వరకు నిరాహారిగా ఉండడం చేసేవాడిని.  నా కూతురు పెళ్ళికి, కొడుకి ఉపనయనానికి దమ్మపేటలో ఉండి నియమం తప్పినందుకు శిక్షగా ఆహారమేమీ తీసుకోలేదు. మహాత్ముల నోట వచ్చిన మాటల నుండి ఎలా మార్పు వస్తుందో నాకు అనుభవమైంది. అనుభవాలు కూడా అలానే ఉండేవి.

ఒకసారి మార్నింగ్ స్కూల్ అని రెండు నిమిషాల ముందు వెళితే స్వామి ఒకనాటి రాత్రి కలలో కనబడి గడియారం చూపిస్తూ ఆరు గంటల ఇరవై ఎనిమిది నిమిషాలు చూపడం జరిగింది.  రోజు 6 గంటల 30 నిమిషాలకు వెళ్ళే నేను రెండు నిముషాలు ముందు వెళ్లడమే స్వామికి సమ్మతం కాలేదు, సమయపాలన తప్పినట్లే లెక్క.  అలానే రోజు మూడు  పొర్లు దండాలు పెట్టడం కూడా చేసేవాడిని. ఒకవేళ ఏదో ఊరు వెళితే ఆ రోజులు లెక్క పెట్టు కొని దమ్మపేట వచ్చాక రోజు చేయాల్సినవి చేసిన తర్వాత సాయంకాలంగా బాకీ ఉన్నవి చేసేవాడిని.

ఒకసారి  బొంబాయి మా అమ్మాయి వాళ్ళ ఇంటికి వెళ్లి 16 రోజులు చేయలేదు. తిరిగి వచ్చాక కూడా అశ్రద్ధ చేశాను. కాలునొప్పి వచ్చి తగ్గకుంటే నా భార్యకి స్వామి కలలో కనబడ్డారు. ఆవిడ మొరపెట్టుకుంటే స్వామి కలలో నా కాలు  నొక్కి వెళ్ళిపోతూ అభయ హస్తం చూపించారు.   అందులో 16 అంకె !  బాకీ ఉన్నవి తప్పని సరిగా చేయాలని స్వామి చెపుతున్నారని నొప్పి అయినా ఆ పొర్లు దండాలు చేసాక నొప్పి పూర్తిగా దూరమైంది.

గొలగమూడి వచ్చినప్పుడు ఒకసారి సార్ ఒంటరిగా ఉండగా "స్వామిని ఎలా ప్రార్థించాలి" అని సార్ ను అడిగాను. స్వామిని ఏమీ అడగకూడదు. ఎందుకంటే మనకు ఏది మంచిదో మనకంటే బాగా స్వామికే తెలుసు కదా ! అన్నారు అప్పటివరకు స్వామి వద్దకు వచ్చినప్పుడల్లా కోరిక  list తెచ్చి ప్రార్థించే నేను అప్పటినుండి ఏమి అడిగే వాడిని కాను.

సార్ "స్వామిని నెలకొక సారైనా కృతజ్ఞతగా దర్శించుకుంటే ఆయన మనను ఎప్పుడూ కంటికి రెప్పలా కాపాడుతూ ఉంటారు" అని చెప్పినది విని నెలనెలా మా కుటుంబం నుండి ఒక సభ్యులు దర్శించుకోవడం ఎన్నో సంవత్సరాలుగా జరుగుతోంది. సార్ నుండి వచ్చిన మాట ఆచరణ కు సులభంగా సహకరిస్తుంది అనటానికి ఇది నిదర్శనం.  స్వామి దర్శనానికి వచ్చినప్పుడు స్వామి అన్నప్రసాదం తప్ప మరేమీ బయట తినకూడదనే నా మనస్సులోనే నియమం పెట్టుకున్నాను.  మా అమ్మాయి ఒకసారి "మీరు తింటే నేను తింటాను. లేకుంటే టిఫిన్ తినను" అని  పట్టుబట్టడంతో బయట  తిన్నాను. స్వామి రాత్రి కలలో దీనంగా "అందరూ






చెప్పే వారే నయ్య ! చేసే వారు లేరు" అని అన్నారు. మనం మన మనస్సులోనే చెప్పుకుని, చేసే ప్రతి పనీ చూస్తూ రెస్పాండ్ అవుతూ అనుగ్రహిస్తారని అనుభవం ప్రసాదించారు.

ఇలాంటి వన్నీ చేస్తుంటే మా బంధువులు స్నేహితులు కొందరు "ఏమి ఆశతో అలా వెళుతున్నావు ?" అని, "నీ పిచ్చి అని" అంటుండే వారు. నాకు ఏ కోరిక లేదు, "స్వామికి కృతజ్ఞతగా ప్రీతితో వెళ్లడమే" అనే వాడిని. కానీ ఒకసారి సార్ తో ఇలా అంటున్నారు అని చెబితే "మీ ఇంట్లో దొంగలు పడినప్పుడు, ఎవరూ లేని సమయంలో, ఒక్క చిల్లిగవ్వ కూడా పోకుండా కాపాడిన దెవరు ?" (అనే) వాళ్ళు ఎవరైనా ఏమైనా చేయగలరా! అన్నారు.

మా అమ్మాయి వాళ్లకు సంతానం వెంటనే కలగలేదు మా అమ్మాయి నన్ను ప్రార్థన చేయమని చెబితే, నేను సార్ కు చెప్పాను. సార్ "ఎవరి ప్రారబ్ధం వారే కడిగేసుకోవాలి అని వారిని వీలున్నప్పుడల్లా క్రమం తప్పకుండా స్వామిని దర్శించుకోమన్నారు." అలా చేయగా కొద్ది సంవత్సరాల్లోనే సంతానం కలిగింది. తరువాత "మీకు దగ్గరలో ఉన్న నాంపల్లి బాబా సమాధి స్వామి సమాధి ఒక్కటే నాంపల్లి బాబా గారిని సేవించుకో" మన్నారు. మా అల్లుడు ఇప్పటికీ తరచు శ్రద్ధగా దర్శించుకొని, పారాయణ కూడా చేస్తారు.


మా అబ్బాయి ఉద్యోగ ప్రయత్నాలు చేస్తుంటే దొంగ (ఫేక్) సర్టిఫికెట్ పెడితే కానీ ఉద్యోగం రాదని, ఫ్రెండ్స్ అందరూ పెడుతున్నారు అని, ఏం చేయమంటారు అని సార్ ని అడిగితే "మీ నాన్నగారు నెల నెలా వస్తుండగా నీవు అలా ఫేక్ సర్టిఫికెట్ పెట్టడం నాకు ఇష్టం లేదు, ధర్మం కాదు. ఉద్యోగం రాకుంటే మీ నాన్నగారి పోషిస్తారు" అన్నారు. మా అబ్బాయి ఏ ఫేక్ సర్టిఫికెట్ పెట్టకనే చిన్న టీచింగ్ జాబ్ లో జాయిన్ అయ్యి ఇప్పుడు పెద్ద లెక్చరర్ గా, డిపార్టుమెంటు హెడ్ అయ్యి మంచి జీతంతో హాయిగా ఉన్నాడు.

నియమం అందరికీ ఒక్కటే సరిపోదు అన్నట్లు నా భార్య గొలగమూడి లో బయట, స్వామి వద్ద కూడా తినదు. ఒకసారి అనుమానం వచ్చి స్వామి వద్ద తినడానికి చీటిలు పెడుతున్నాను అంటే సార్ ముభావకంగా సరే అన్నారు. స్వామి వద్ద చీటీలు పెడితే వద్దు అని వచ్చింది. ఆ విషయం సార్ కి చెపుదామని వస్తుంటే నేనేమీ చెప్పక మునుపే సార్ వద్దని వచ్చిందా! అని నవ్వుతూ అన్నారు. సార్ పరంగా వచ్చిన మార్పులు మా అందరికీ ఎప్పటికీ జరగడం సార్ దైవత్వాన్ని తెలుపుతున్నాయి.

సార్ సమాధి అయ్యాక ఒక వారం స్వామి సన్నిధిలో జరిగిన అనుభవం చెప్పి ముగిస్తాను. నేను గొలగమూడిలో ఉంటే ప్రతిరోజు ఉదయం నాలుగున్నర గంటలకు గుడికి వెళ్లడం ప్రదక్షిణలు చేయటం అలవాటు, నిత్యవిధి. శుక్రవారం ఉదయం సార్ సమాధి చెందారు. ఆ ఆదివారం నాలుగు గంటలకు ఒక కల లో "సాయిమాస్టర్ నిలయం - తిరుపతయ్య గారు లేచి ప్రదక్షణలకు ఇంకా వెళ్లలేదా ? అని అన్నారు." నేను కలలోనే "ఈ రోజు ఆదివారం కదా ! ఇంకా స్వామి ప్రదక్షిణలు చేయలేము. గేటు మూసి వేసి ఉంటుంది." అని అంటే శ్రీ సార్ "సమాధి నుండి బయటకి వస్తూ ఏమి? అక్కడ కాకుంటే ఇక్కడ (తమ సమాధికి) చేయకూడదా ?" అని మూడుసార్లు అన్నారు. స్వామికి, సార్ కి భేదం లేదని వారు నిత్య సత్యులై మన నియమాలను, నిత్య కృత్యాలను చూస్తూ పాటింప చేస్తుంటారని వారి కృప పొందేలా నడిపించ మని ప్రార్థిస్తున్నాను.



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

| | | |
|---|---|---|
| 1 | అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 రూ॥ |
| 2 | అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 రూ॥ |
| 3 | అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 రూ॥ |
| 4 | అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు | 15 రూ॥ |
| 5 | శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 రూ॥ |
| 6 | భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small) | 5 రూ॥ |
| 7 | శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 రూ॥ |
| 8 | గురుస్తుతి | 7 రూ॥ |
| 9 | చూచి నేర్చుకో | 8 రూ॥ |
| 10 | శ్రీ మాష్టారుగారి బోధామృతం (నాకు తెలిసిన మాష్టారు(1,2భాగములు)-శ్రీ మాష్టారి మంచిమాట) | 40 రూ॥ |
| 11 | శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 రూ॥ |
| 12 | శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము | 12 రూ॥ |
| 13 | శ్రీ బూర్లె రంగన్నబాబుగారి దివ్యచరితము | 8 రూ॥ |
| 14 | శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 రూ॥ |
| 15 | శ్రీ పూండీ స్వామి వారి దివ్యచరిత్ర | 15 రూ॥ |
| 16 | శ్రీ యుత్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 రూ॥ |
| 17 | శ్రీ సరోపా గారి జీవిత చరిత్ర | 2 రూ॥ |
| 18 | వార్తాలాపము | 150 రూ॥ |
| 19 | దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 రూ॥ |
| 20 | శ్రీ సాంవల్లిబాబా గారి దివ్యలీలలు | 7 రూ॥ |
| 21 | శ్రీ వెంకయ్యస్వామి ఆరతులు | 5 రూ॥ |
| 22. | శ్రీ శ్రీ శ్రీ వల్లి మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు | 4 రూ॥ |

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నిప్పు సత్యాలు
4. నమ్మనివారికి సొమ్ము - నమ్ముకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మౌనబోధ
15. వాళ్ళు వుండేదాన్ని బట్టి కదయ్యా మనముండేది
16. స్వామి అనుగ్రహము
17. మాష్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య శ్రీ భరద్వాజ మాష్టారు గారు
22. శ్రీ మాష్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర